రూ.5 లక్షలతో యూజీడీ పనులు ప్రారంభం



యూజీడీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ సబిత

అల్వాల్‌: వెస్ట్‌ వెంకటాపురం దినకర్‌నగర్‌లో రూ.5 లక్షల కాలనీవాసుల సొంత నిధులతో నిర్మించే యూజీడీ పనులను గురువారం వెంకటాపురం కార్పొరేటర్‌ సబితాఅనిల్‌కిషోర్‌ హాజరై ప్రారంభించారు. కాలనీవాసులు విజయ్‌, అమర్‌, నందకిషోర్‌, ప్రసాద్‌, కిరణ్‌, వెంకటయ్య, సందీప్‌, సంతోష్‌, బీఆర్‌ఎస్‌ నేతలు లోకేష్‌, సతీష్‌, ప్రభాకర్‌, మోసిన్‌, రాజు, అనిల్‌, అముల్‌, జంధర్‌, మురళీగౌడ్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో బృందావనం

మల్కాజిగిరి: వేంకటేశ్వరనగర్‌లోని మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం స్వామి 430వ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అష్టాక్షర హోమం, బృందావనానికి అష్టోత్తర సహిత పంచామృతాభిషేకం, అలంకరణ, పుష్పార్చన, రాత్రి రథోత్సవం అనంతరం భక్తులకు ప్రసాదవితరణ చేశారు.

యూత్‌ కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా వినేష్‌యాదవ్‌



నియామక ఉత్తర్వులను అందజేస్తున్న అరుణ్‌పటేల్‌


మల్లాపూర్‌: మల్లాపూర్‌ డివిజన్‌ యూత్‌ కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా ఓల్డ్‌మల్లాపూర్‌కు చెందిన గడ్డం వినేష్‌యాదవ్‌ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌ నియోజకవర్గం యువజన కాంగ్రెస్‌ అధ్యక్షుడు అరుణ్‌పటేల్‌ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వినేష్‌ మాట్లాడుతూ.. మల్లాపూర్‌ డివిజన్‌లో యూత్‌ కాంగ్రెస్‌ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. డివిజన్‌ యూత్‌ అధ్యక్షుడు మెరుపుల జయంత్‌గౌడ్‌ తదితరులున్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



గౌతంనగర్‌: గౌతంనగర్‌ డివిజన్‌ సాయినగర్‌లో స్టిల్ట్‌ ప్లస్‌ – 2 అనుమతి ఉన్న అంతస్తులపై అనధికారికంగా నిర్మించిన 3వ అంతస్తును గురువారం జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్‌ అధికారులు కూల్చివేశారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హెచ్చరించారు.

ఫాస్ట్‌ సెట్టింగ్‌లో భారతి సిమెంట్‌కు 5 స్టార్‌ గ్రేడ్‌



మేడిపల్లి: సిమెంట్‌ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతిసిమెంట్‌ భారతి అల్ట్రాఫాస్ట్‌ సిమెంట్‌ పేరుతో ఫాస్ట్‌సెట్టింగ్‌ సిమెంట్‌ 5 స్టార్‌ గ్రేడ్‌ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసిందని సంస్థ టెక్నికల్‌ ఇంజినీర్‌ బద్రి తెలిపారు. గురువారం మేడిపల్లిలో శ్రీఎస్‌ఆర్‌ ట్రేడర్స్‌ డీలర్‌షాపులో తాపీమేస్త్రీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణాల ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. అల్ట్రాఫాస్ట్‌తో స్లాబ్‌లు, పిల్లర్లు, బ్రిడ్జిలు రహదారులకు సరైన ఎంపిక అని పేర్కొన్నారు. అల్ట్రాఫాస్ట్‌ వినియోగదారులకు ఉచిత సాంకేతికసాయం అందజేస్తామన్నారు. ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతీ అల్ట్రాఫాస్ట్‌ సిమెంట్‌ రూ.20 అధికంగా ఉంటుందని తెలిపారు.

పార్కుల కబ్జా!

● పట్టించుకోని సంబంధిత అధికారులు ● పరిరక్షించాలని కోరుతున్న ప్రజలు



ఉప్పల్‌ సెవన్‌హిల్స్‌ కాలనీ జీహెచ్‌ఎంసీ పార్కుస్థలం కబ్జా చేసి, ప్రహరీ నిర్మాణం

ఉప్పల్‌: ఉప్పల్‌ సర్కిల్‌ పరిధిలో జీహెచ్‌ఎంసీ పార్కులు కబ్జాదారులకు గురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కన పార్కు స్థలం ఉంటే ఇదే అదునుగా భావించే కొందరు ఏకంగా పార్కులను కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నారు. మరికొన్నిచోట్ల ఏకంగా పార్కులను పంచుకుంటున్నారు. పార్కులు, నాలా, చెరువుల పక్కన ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే జీహెచ్‌ఎంసీ అధికారుల నుంచే కాకుండా సంబంధిత శాఖల అధికారుల నుంచి ఎన్‌ఓసీ సర్టిఫికెట్‌ పొందాల్సి ఉంటుంది. కానీ అవేమిలేకుండా అనుమతులు పొందుతూ నిర్మాణాలను ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు.

◆ ఉప్పల్‌ సర్కిల్‌ పరిధిలో చిన్న, పెద్ద కలిసి దాదాపుగా 100కు పైగా పార్కులు ఉన్నట్లు రికార్డులో ఉంది. కానీ ఏ ప్రాంతంలో చూసినా పార్కులు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

◆ ఆదర్శ్‌నగర్‌లో కూడా ఇలా పార్కు పక్కన అపార్టుమెంట్‌ నిర్మాణం కూడా పార్కు స్థలంలో నిర్మిస్తున్నారని స్థానిక కాలనీ అసోసియేషన్లు ఉప్పల్‌ జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం బయటికి రావడంతో అందరూ మిన్నకుండిపోయారు. ఆ వార్త అప్పట్లో సంచలనం రేకెత్తించింది. కాలనీల్లో ఆహ్లాదంకోసం వదిలిన పార్కు స్థలాలు రోజుకో ప్రాంతంలో కబ్జాకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కు స్థలాలను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం..



అన్ని కాలనీ సంఘాల అసోసియేషన్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్కులను పకడ్బందీగా పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. దాదాపు పార్కులన్నీ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కాంపౌండ్‌వాల్స్‌ నిర్మించి ఉన్నాయి. వెంటనే పార్కుల వద్దకు అధికారులను పంపి తగిన చర్యలు తీసుకుంటాం. పార్కులు ఆక్రమిస్తే క్రిమినల్‌ కేసులు నమోదు చేస్తాం.

– డీసీ ఆంజనేయులు, ఉప్పల్‌ సర్కిల్‌

పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటునందిస్తా

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
● చర్లపల్లిలో సీఐఏ ఎంఎస్‌ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం



ఎక్స్‌పోలో ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: ఉప్పల్‌ నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలు, పారిశ్రామికవేత్తల ప్రగతికి తోడ్పాటునందిస్తానని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి ఇండస్ట్రీయల్‌ అసోసియేషన్‌ (సీఐఏ) ఆధ్వర్యంలో 5వ సీఐఏ ఎంఎస్‌ఎంఈ ఎక్స్‌పో –2025ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. పరిశ్రమల ఉత్పత్తులకు ప్రచారం, పారిశ్రామికవేత్తల మధ్య పరస్పర సంబంధాలు పెరిగి వ్యాపారాభివృద్ధిని సాధించేందుకు ఎక్స్‌పోలు దోహదపడతాయన్నారు. పరిశ్రమల నిర్వహణకు అవసరమైన ముడిసరుకులు, ఉత్పత్తుల మార్కెటింగ్‌ వంటి సౌలభ్యాలకు అనువైన వేదికలన్నారు. పారిశ్రామికవేత్తలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో రోడ్ల నిర్మాణాలకు రూ.150 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్‌ ప్రక్రియ పూర్తయి నెలరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. సుమారు వేయికి పైగా కంపెనీలు ఉన్న చర్లపల్లి పారిశ్రామికవాడలో కన్వెన్షన్‌ ఆవశ్యకత ఉందన్నారు. త్వరలోనే కన్వెన్షన్‌ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. పారిశ్రామికవాడల్లో పనిచేసే కార్మికులకు అండగా ఉంటూ విద్య, వైద్యం అందేలా చూస్తానన్నారు. ఎక్స్‌పోలో 106 స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ ఉత్పత్తులను ప్రదర్శించారు. మూడ్రోజుల పాటు ఈ ఎక్స్‌పో కొనసాగనున్నట్లు సీఐఏ అధ్యక్షుడు గోవిందరెడ్డి తెలిపారు. టిఫ్‌ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఐలా చైర్మన్‌ జక్కా రోషిరెడ్డి, చంద్రశేఖర్‌, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటరమణ, మోహన్‌, మూర్తి, యాదయ్య, మాజీ కార్పొరేటర్‌ కొత్త రామారావు, స్థానిక బీఆర్‌ఎస్‌ నేతలు శివకుమార్‌గౌడ్‌, నేమూరి మహేష్‌గౌడ్‌, కర్నెర్ల రాజు, నర్సింహ్మా, చక్రపాణిగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో ఆక్రమణల తొలగింపు



ప్రభుత్వస్థలంలో నిర్మాణలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

కాప్రా: కాప్రా మండల పరిధిలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్‌ సుచరిత హెచ్చరించారు. కాప్రా మండల పరిధిలో సర్వేనెంబర్‌ 710/1లో ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు చేపట్టిన ఆక్రమణలను గురువారం రెవెన్యూ అధికారులు తొలగించారు. గతంలోనూ తొలగించిన తిరిగి నిర్మాణాలు చేపడుతుండటంతో కూల్చేవేశారు. ఇదిలా ఉండగా ఓ ఆపరేటివ్‌ హౌస్‌ బిల్డింగ్‌ సొసైటీ సభ్యులు సదరు భూమి తమదని చెబుతున్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన సొసైటీ సభ్యులతో పాటు శ్రీకాంత్‌రెడ్డి అనే వ్యక్తిపై జవహర్‌నగర్‌ పీఎస్‌లో ఫిర్యాదు చేశామని తహసీల్దార్‌ పేర్కొన్నారు.

ఆశావర్కర్ల బకాయిలు చెల్లించాలని నిరసన



సర్కిల్‌ కార్యాలయం వద్ద ఆశావర్కర్ల నిరసన

మల్కాజిగిరి: వివిధ సర్వేల్లో పాల్గొన్న ఆశావర్కర్ల బకాయిలను చెల్లించాలని మల్కాజిగిరి సర్కిల్‌ కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. సాధారణ విధులు నిర్వహిస్తూ ఎన్నికల సమయంలో బీఎల్‌ఓలు, ఇటీవల జరిగిన కులగణన, కుటుంబసర్వేలో కూడా పాల్గొన్నామన్నారు. సర్వేలో ఇచ్చే నగదు ప్రోత్సాహకాలు ఇప్పటివరకు అందలేదన్నారు. వచ్చే వేతనంతోనే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా అన్ని బకాయిలు చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. హేమలత, వసంత, స్వప్న, రాధ, శోభ, చంద్రకాంత తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి



నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న కార్పొరేటర్‌ శాంతి

మల్లాపూర్‌: ప్రోగ్రెసివ్‌ సోషల్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ పీఎస్‌టీ కాలనీ రాజకీయాలకు అతీతగా పనిచేయాలని నాచారం కార్పొరేటర్‌ శాంతిసాయిజెన్‌శేఖర్‌ అన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీసభ్యులను గురువారం కార్పొరేటర్‌ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను తనవంతుగా పరిష్కరిస్తానన్నారు. చైర్మన్‌ జాన్‌వెస్లీ, సుగుణాకర్‌రావు, రోహిత్‌కుమార్‌, అర్జున్‌, మధుకర్‌, పురుషోత్తం, సాయిలు, సామ్రాట్‌, ప్రభుకుమార్‌, విశ్వనాథ, కిరణ్‌మౌర్య, మహేష్‌యాదవ్‌, రత్నగిరి, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌, శంకర్‌, విష్ణువర్ధన్‌, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

మౌలాలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించడంలో గురువారం వినాయకనగర్‌ చౌరస్తాలో ఆ పార్టీ నేతలు కార్పొరేటర్‌ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత శ్రీకాంత్‌ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారని అభిప్రాయపడ్డారు. తపస్‌ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్‌ను సన్మానించి, అనంతరం బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు ఆనంద్‌, నర్సింగ్‌రావు, ఉమామహేశ్వరి, ఉడత నవీన్‌, జైశ్రీరామ్‌, కిరణ్‌, శ్రీనివాస్‌, సుశీల్‌, జయమ్మ, కృష్ణ, మహేష్‌, సాయిరామ్‌, రాములు పాల్గొన్నారు.

మల్లాపూర్‌: ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థుల గెలుపుపై నాచారం డివిజన్‌ బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బీజేవైఎం రాష్ట్రకార్యవర్గసభ్యులు అభిషేక్‌గౌడ్‌ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు నిర్వహించుకున్నారు. నాచారం డివిజన్‌ బీజేపీ మాజీ అధ్యక్షుడు మల్కాప్రకాష్‌, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, బీజేపీ నేతలు రాజిరెడ్డి, రవికాంత్‌, అంజి, ప్రతాప్‌రెడ్డి, అమర్‌నాథ్‌, సత్యనారాయణ, రాఘవేంద్రరెడ్డి, వెంకటేష్‌, కృష్ణ, వెంకటేష్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.



బాణాసంచా కాల్చుతున్న బీజేపీ నేతలు



నాచారంలో..

మద్యంమార్ట్‌ సిబ్బంది కిడ్నాప్‌ కలకలం

ఇరువర్గాలపై కేసు నమోదు

మేడిపల్లి: మద్యం మార్ట్‌లో పనిచేస్తున్న వ్యక్తులపై యాజమాన్యం కిడ్నాప్‌ చేశారనే ఘటన కలకలం రేపింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచెర్ల క్రాస్‌రోడ్డులో ఉన్న ఎస్‌కే లిక్కర్‌మార్ట్‌కు చెందిన వ్యాపారులు నందగిరి రాజు, సంతోష్‌రెడ్డి, శివకృష్ణగౌడ్‌, దామోదర్‌రెడ్డి, బండి రమేష్‌, సాయి తమ మద్యంమార్ట్‌లో పనిచేసే వ్యక్తులు కిరణ్‌కుమార్‌, బండారు భానుప్రకాష్‌లు మార్ట్‌లో జరిగే లావాదేవీల్లో అవకతవకలకు పాల్పడ్డారని, వారిని రెండ్రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ బలవంతంగా చెక్కులపై సంతకాలను చేయించుకున్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాజమానులు సైతం డబ్బులను సొంతానికి వాడుకున్నారని ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకోగా.. పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిబ్బంది వ్యయసాయ భూముల పట్టాదారు పాస్‌ బుక్‌లను బలవంతంగా యాజమాన్యం తీసుకున్నట్లు సమాచారం.

వైభవంగా మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాలు

అల్వాల్‌: టెంపుల్‌ అల్వాల్‌ మహాలక్ష్మి దేవాలయం ఐదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురువారం సుప్రభాత సేవ, మూలమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకరణ, తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌, సెక్రటరీ సూర్యప్రకాష్‌, సుబ్రహ్మణ్యం, కమిటీ మెంబర్లు తదితరులున్నారు.

8న జాతీయ లోక్‌అదాలత్‌

కుషాయిగూడ: జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న కుషాయిగూడలోని మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్టు భవన సముదాయాల్లో జరిగే ఈ జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సివిల్‌ కేసులతో పాటుగా రాజీపడదగిన క్రిమినల్‌, వాహనప్రమాదాలు, బ్యాంకు రికవరీ, చెక్‌బౌన్స్‌, భూవివాదాలు వంటి కేసులను అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని సత్వర న్యాయం పొందాలని ఆయన సూచించారు.

నకిలీ బంగారం తాకట్టు పెట్టి..

● వేర్వేరు చోట్ల బ్యాంకు ఉద్యోగి మోసం
● పరారీలో నిందితుడు

అల్వాల్‌: బ్యాంకులో కుదవపెట్టే బంగారం అసలుదో.. నకిలీదో తనిఖీ చేయాల్సిన ఉద్యోగి మోసానికి పాల్పడిన ఘటన నేరేడ్‌మెట్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినాథ్‌పురంలోని కెనరాబ్యాంకులో బంగారం తనిఖీచేసే ఉద్యోగి అప్రైజర్‌గా పనిచేస్తున్న రాఘవులు తనకు తెలిసిన వ్యక్తుల ద్వారా నకిలీ బంగారాన్ని బ్యాంకుకు తీసుకొచ్చి కుదవపెట్టే సమయంలో తాను తనిఖీ చేసి అసలుదని చెప్పడంతో బ్యాంకు వారు రుణం మంజూరు చేశారు. ఇలా 4 సార్లు బంగారాన్ని కుదవపెట్టి రూ.4,06,000 రుణం పొందాడు. బ్యాంకులో జరిగే వార్షిక తనిఖీలలో కుదవపెట్టిన బంగారం నకిలీదని తేలడంతో బ్యాంకు సిబ్బంది అతడిని నిలదీయగా అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో బ్యాంకు మేనేజర్‌ నేరేడ్‌మెట్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

మరో బ్రాంచ్‌లో రూ.6,21000..

కుషాయిగూడ: నకిలీ బంగారాన్ని అసలు బంగారంగా నిర్ధారించి రుణాలు ఇప్పిస్తూ ఓ అప్రైసర్‌ బ్యాంకు అధికారులకు పట్టుబడిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాయినాథపురం, మౌలాలి కెనరా బ్యాంకుశాఖలో రాఘవులు అనే వ్యక్తి గత కొంతకాలంగా అప్రైసర్‌ (నగల నిర్ధారణాధికారి)గా విధులు నిర్వహిస్తున్నాడు. తనకు సంబంధించిన వ్యక్తులను బ్యాంకుకు రప్పించి నకిలీ బంగారు ఆభరణాలను అసలు ఆభరణాలుగా నిర్ధారిస్తూ రుణాలు మంజూరు చేశాడు. ఇదే తరహాలో 9 లోన్లు ఇప్పించి రూ.6,21,000 కాజేశాడు. అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది ఆభరణాలను పరిశీలించగా నకిలీవని తేలింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశం



మాట్లాడుతున్న ఏసీపీ మహేష్‌కుమార్‌గౌడ్‌

కుషాయిగూడ: వైద్యారోగ్యశాఖ నిబంధనల మేరకు ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చూసుకోవాలని కుషాయిగూడ ఏసీపీ మహేష్‌కుమార్‌గౌడ్‌ ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలకు సూచించారు. గురువారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో ఆయన సమావేశమయ్యారు. ఆసుపత్రుల నిర్వహణ, మరణాలు, రోగులతో సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలతో పాటు శాంతిభద్రతల అంశాలపై కూడా పలు సూచనలు చేశారు. ఇన్‌స్పెక్టర్‌ భాస్కర్‌రెడ్డి, ఎస్సైలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌, రాములు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోడుప్పల్‌: 15వ డివిజన్‌ పరిధి లక్ష్మారెడ్డి కాలనీలో పోచమ్మగుడిలో నాగదేవత, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు కాలనీలకు ప్రశాంత నిలయాలుగా ఉండాలన్నారు. మాజీ ఘట్‌కేసర్‌ జెడ్పీటీసీ సభ్యులు మంద సంజీవ్‌రెడ్డి, కాంగ్రెస్‌ పార్టీ మేడ్చల్‌ నియోజకవర్గ బీ- బ్లాక్‌ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్‌, స్థానిక మాజీ కార్పొరేటర్‌ కొత్త దుర్గమ్మ, మాజీ ఉపసర్పంచ్‌ కొత్త రవిగౌడ్‌, 15వ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ పార్టీ ఇన్‌చార్జి రేణుకారవికుమార్‌, నర్సింగ్‌నాయక్‌, రాజు గుప్తా, కుమార్‌ కాలనీవాసులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలను ఆరాధిస్తే సకల శుభాలు

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌



రామంతాపూర్‌ : గ్రామ దేవతలైన అమ్మవార్లను ఆరాధిస్తే దుష్టశక్తులు దూరమై మనస్సుకు శాంతి, ఆరోగ్యం ఆనందం కలిగి అన్ని శుభాలే కలుగుతాయని, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌ అన్నారు. రామంతాపూర్‌ ప్రధాన రహదారిలోని కట్టమైసమ్మ ఆలయంలో గురువారం విజయగణపతి కాశీవిశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపనలో శ్రీవాణితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాన రహదారిలో అతితక్కువ స్థలంలో అతి సుందరంగా కట్టమైసమ్మ అమ్మవారి ఆలయాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఆలయ చైర్మన్‌ బండారు వెంకట్‌రావు, గాదె శ్రీనివాస్‌, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్‌, దాస్‌, కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.


చెరియాల్‌ ప్రదర్శన



చెరియాల్‌ పెయిటింగ్స్‌ వివరాలను తెలుసుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపతిముర్ము

బోడుప్పల్‌: వివిధత్‌ కా అమ్రిత్‌ మహోత్సవ్‌లో భాగంగా బోడుప్పల్‌కు చెందిన ధనాలకోట రాకేష్‌ చేతివృత్తుల చెరియాల్‌ పెయింటింగ్స్‌ను గురువారం ప్రదర్శించారు. వివిధ ప్రాంతాల ప్రత్యేక సంప్రదాయాలను ప్రదర్శించడం ద్వారా దేశ విభిన్న వారసత్వాన్ని జరుపుకునే వార్షిక సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శన ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, కేంద్రటూరిజం, కల్చరల్‌ మంత్రి గజేంద్రసింగ్‌ షెకావత్‌ ఈ పెయింటింగ్స్‌ సందర్శించారు. పెయింటింగ్‌ వివరాలను రాకేష్‌ ద్వారా అడిగి తెలుసుకుని అభినందించారు.

స్వశక్తితో మహిళలు అభివృద్ధి చెందాలి



అల్వాల్‌: వెంకటాపురంలో స్థానిక కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌ పార్టీ ఏ-బ్లాక్‌ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సీనియర్‌ నాయకులు సీఎల్‌.యాదగిరి, రాజసింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, బలవంతరెడ్డిలు హాజరై మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించగల్గుతున్నారన్నారు. సమాజంలో స్త్రీలు తమ స్వశక్తితో అభివృద్ధి చెంది తమకున్న ఆత్మగౌరవంతో సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే మనదేశ ప్రగతి ముందుకు సాగుతుందన్నారు. సమాజంలో మహిళలు అభివృద్ధి వైపు ముందుకురావాలని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి మహిళ మనదేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని దీనికి మన పార్టీ అగ్రనాయకులైన ఇందిరాగాంధీ, సోనియాగాంధీలకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సీనియర్‌ నాయకురాలు లావణ్య, కామేశ్వరి, పద్మ, విమలదేవి, విజయ, నిర్మల, కవిత, రమాదేవి, కిట్టి పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో అధికారుల తనిఖీలు



ఈసీఐఎల్‌లోని జీనియా ఆసుపత్రిలో తనిఖీలు చేస్తున్న వైద్యాధికారులు

కుషాయిగూడ: ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిషనర్‌, ఎమ్‌డీఎస్‌హెచ్‌ఎం ఆదేశాల మేరకు గురువారం డాక్టర్‌ ఉమాగౌరి పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య బృందాలు ఈసీఐఎల్‌లోని జీనియా, శ్రీకర ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. బోర్డులు, నోటీసులు నింబంధనల మేరకు ప్రదర్శన, గర్భస్థ శిశునిర్ధారణ పరీక్షలకు అవసరమైన అర్హతలు తదితర వాటిని పరిశీలించారు. డాక్టర్‌ ఉమాగౌరి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. నింబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులపై చర్యలకు ఉపక్రమించేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఈ తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. వైద్యులబృందం ప్రతినిధులు డాక్టర్‌ సత్యవతి, డాక్టర్‌ గీత, డాక్టర్‌ చంద్రకళ, డాక్టర్‌ వినోద్‌ తదితరులు పాల్గొన్నారు.

సూర్యారామం గ్రంథావిష్కరణ



మల్కాజిగిరి: రామాయణం, భారతం, భాగవతం లాంటి పురాణాలను నేటితరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆచార్య డాక్టర్‌ బేతవోలు రామబ్రహ్మంగారు అన్నారు. ఆనంద్‌బాగ్‌ లలితాపరమేశ్వరి దేవాలయంలో కృతికర్త (రచయిత) పొన్నెకంటి సూర్యనారాయణ రచించిన సూర్యారామం గ్రంథం ఆవిష్కరణ పొన్నెకంటి అరుణ్‌కిరణ్‌ ఆధ్వర్యంలో జరిగింది. రామబ్రహ్మం మాట్లాడుతూ.. వాల్మీకి రచించిన రామాయణాన్ని నేటితరానికి అర్థమయ్యేలా చిత్రాలతో గ్రంథాన్ని రచించడం హర్షనీయమన్నారు. గ్రంథ విశ్లేషకులు అవధాని సురభి శంకరశర్మ మాట్లాడుతూ.. రెండేళ్లలో ఏడు ఖండాలుగా గ్రంథాన్ని రచించడం అద్భుతమన్నారు. గ్రంథం తొలికాపీని నూతి సాయిబాబుకు అందజేశారు. జంధ్యాల వేంకటరామశాస్త్రి, డాక్టర్‌ వేంకటేశ్వరశర్మ, జొన్నలగడ్డ జయరామశర్మ, బుచ్చి వేంకటేశ్వరశర్మ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.